వెంగమాంబ గారి ముత్యాల హారతి

Vengamamba gari Muthyala harathi



To know the meaning of
this Harathi , visit
"Nanduri Srinivas"
Youtube channel



శ్రీ పన్నగాద్రి వర శిఖరాగ్రవాసునకు పాపాంధకార ఘన భాస్కరునకూ
ఆ పరమాత్మునకు నిత్యానపాయినియైన మా పాలి అలమేలుమంగమ్మకూ - (01)

జయమంగళం నిత్య శుభ మంగళం
జయమంగళం నిత్య శుభ మంగళం

Nanduri Srinivas
Youtube Channel

శరణన్న దాసులకు వరమిత్తునని బిరుదు ధరియించియున్న పరదైవమునకూ
మరువ వలదీ బిరుదు నిరతమని పతిని ఏమరనియ్య నలమేలు మంగమ్మకూ - (02)

ఆనంద నిలయ మందనిశంబు వసియించి దీనులను రక్షించు దేవునకునూ
కానుకల నొనగూర్చి ఘనముగా విభుని సన్మానించు అలమేలుమంగమ్మకూ - (03)

పరమొసగ నా వంతు నరులకని వైకుంఠ మరచేత చూపు జగదాత్మునకునూ
సిరులొసగ తనవంతు సిద్ధమని నాయకుని ఉరముపై కొలువున్న శరధిసుతకూ - (04)

తెలివితో ముడుపు లిటు తెమ్ము తెమ్మని పరుష నళికించి కై కొనెడి అచ్యుతునకూ
ఎలమి పాకంబు జేయించి అందరకన్న మలయ కెపుడొసగే మహామాతకూ - (05)

మరియు చిత్రవిచిత్ర మంటపావళులకును తిరువీధులకు, దివ్యతీర్థములకూ
పరగ ఘన గోపుర ప్రాకారతతులకును చిరములై తగు కనక శిఖరములకూ - (06)

తరచైన ధర్మసత్రములకును, ఫలపుష్ప భరిత శృంగారవన పంక్తులకునూ,
మురువొప్పు ఉగ్రాణములకు, బొక్కసములకు సరసంబులగు పాకశాలలకునూ - (07)

అహివైరి ముఖ్య వాహనములకు, గొడుగులకు రహి నొప్ప మకర తోరణములకునూ
బహువిధ ధ్వజములకు, పటువాద్య వితతులకు విహిత సత్కల్యాణ వేదికలకూ - (08)

దరచక్ర ముఖ్య సాధనములకు, మణిమయా భరణ దివ్యాంబర ప్రతతులకునూ,
కరచరణ ముఖ్యాంగ గణ సహితమై, శుభా కరమైన దివ్య మంగళమూర్తికీ - (09)

కలిత సుజ్ఞానాది కల్యాణ గుణములకు బలమొప్పు నమిత ప్రభావమునకూ
వలగొనిన సకల పరివార దేవతలకును చెలగి పనులొనరించు సేవకులకూ - (10)

అలరగా బ్రహ్మోత్సవాదులై సంతతము వలనొప్పు నిత్యోత్సవంబులకునూ
పొలుపొందు విశ్వప్రభుత్వ మూలంబునకు నలువొందు వర విమానంబులకునూ - (11)

అరయ తరిగొండ నరహరి యగుచు నందరికి వరము లొసగే శ్రీనివాసునకునూ
మురియుచును విశ్వతోముఖునిట్లు భరియించి సిరుల వెలయుచునుండు శేషాద్రికీ -
(12)

Nanduri Srinivas Youtube Channel

Sree pannagaadri vara Sikharaagravaasunaku
paapaaMdhakaara ghana bhaaskarunakoo
aa paramaatmunaku nityaanapaayiniyaina
maa paali alamaelumaMgammakoo - (01)

jayamaMgaLaM nitya Subha maMgaLaM
jayamaMgaLaM nitya Subha maMgaLaM

SaraNanna daasulaku varamittunani birudu
dhariyiMchiyunna paradaivamunakoo
maruva valadee birudu niratamani patini
aemaraniyya nalamaelu maMgammakoo - (02)

aanaMda nilaya maMdaniSaMbu vasiyiMchi
deenulanu rakshiMchu daevunakunoo
kaanukala nonagoorchi ghanamugaa vibhuni
sanmaaniMchu alamaelumaMgammakoo - (03)

paramosaga naa vaMtu narulakani vaikuMTha
marachaeta choopu jagadaatmunakunoo
sirulosaga tanavaMtu siddhamani naayakuni
uramupai koluvunna Sarathisutakoo - (04)

telivitO muDupu liTu temmu temmani parusha
naLikiMchi kai koneDi achyutunakoo
elami paakaMbu jaeyiMchi aMdarakanna
malaya kepuDosagae mahaamaatakoo - (05)

mariyu chitravichitra maMTapaavaLulakunu
tiruveedhulaku, divyateerdhamulakoo
paraga ghana gOpura praakaaratatulakunu
chiramulai tagu kanaka Sikharamulakoo - (06)

tarachaina dharmasatramulakunu, phalapushpa
bharita SRMgaaravana paMktulakunoo,
muruvoppu ugraaNamulaku, bokkasamulaku
sarasaMbulagu paakaSaalalakunoo - (07)

ahivairi mukhya vaahanamulaku, goDugulaku
rahi noppa makara tOraNamulakunoo
bahuvidha dhvajamulaku, paTuvaadya vitatulaku
vihita satmkalyaaNa vaedikalakoo - (08)

darachakra mukhya saadhanamulaku, maNimayaa
bharaNa divyaaMbara pratatulakunoo,
karacharaNa mukhyaaMga gaNa sahitamai,
Subhaa karamaina divya maMgaLamoortikee - (09)

kalita suj~naanaadi kalyaaNa guNamulaku
balamoppu namita prabhaavamunakoo
valagonina sakala parivaara daevatalakunu
chelagi panulonariMchu saevakulakoo - (10)

alaragaa bravmOtsavaadulai saMtatamu
valanoppu nityOtsavaMbulakunoo
polupoMdu viSvaprabhutva moolaMbunaku
naluvoMdu vara vimaanaMbulakunoo - (11)

araya tarigoMDa narahari yaguchu naMdariki
varamu losagae Sreenivaasunakunoo
muriyuchunu viSvatOmukhuniTlu bhariyiMchi
sirula velayuchunuMDu Saeshaadrikee - (12)